తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
10 నవంబర్ 2025
పేజీలు : 02
Follow :

# పుడ్డులో పురుగులు.. శుభ్రతలో డొల్ల

**పరిశుభ్రత పాటించని హొటల్స్, రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు**

**ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వైనం**

**కన్నెత్తిచూడని అధికార యంత్రాంగం**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)

రంగారెడ్డి జిల్లాలో రోజురోజుకు విచ్చలవిడిగా వెలుస్తున్న బిర్యానీ కేంద్రాల్లో హొటల్స్, రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత నాణ్యత పాటించకపోవడంతో తినే ఆహారంలో తరచుగా పురుగులు ఈగలు దోమలు రావడం పరిపాటిగా మారింది. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే హొటల్స్ బిర్యాని సెంటర్లు టిఫిన్ సెంటర్లపై అధికార యంత్రాంగం కనీసం కన్నెత్తి చూడకపోవడంతోనే వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. గత కొన్ని రోజులు క్రితం షాద్ నగర్ పట్టణంలోని ఓ బిర్యాని రెస్టారెంట్లో బిర్యాని తిని ఆ కుటుంబం మొత్తం ఆసుపత్రి పాలైన ఘటన జిల్లావ్యాప్తంగా చర్చనియంశంగా మారింది. ప్రతిరోజు ఎక్కడో చోట టిఫిన్ సెంటర్లో బిర్యానీలో పురుగులు, దోమలు, ఈగలు బొద్దింకలు వస్తున్న పరిస్థితి నెలకొన్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. షాద్ నగర్, శంషాబాద్, రాజేంద్ర నగర్, మహేశ్వరం, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఒకరోజు ముందుగా మిగిలిన చికెన్ ముక్కలను ఫ్రీజ్ లో పెట్టి మరుసటి రోజు బిర్యానీలో కలిపి కస్టమర్లకు ఇస్తున్నరన్న ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి పూర్తిస్థాయిలో బిర్యాని కేంద్రాలు హొటల్స్ రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లను తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





**అధికారులపై విమర్శల వెల్లువ**

రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఎన్నో రకాల పేరు గాంచిన హొటల్లు రెస్టారెంట్లు బిర్యాని కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రజల కోసం పనిచేసే అధికారులు సైతం కాసులకు కక్కృతి పడి పనిచేస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా హొటల్లు రెస్టారెంట్లపై వార్తలు వచ్చినప్పుడు మాత్రమే హడావిడి చేసి ఆ తర్వాత మామూలు తీసుకొని మేనేజ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సగటు సామాన్య పౌరులపై బాధ్యతాయుతంగ వ్యవహరించాల్సిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అన్ని గాలికి వదిలేసి హొటల్ల పైన చర్యలు తీసుకోకుండానామమాత్రంగా తనిఖీలు చేసి వెళ్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు పక్కా

### ట్రేడ్ యూనియన్ జీహెచ్ఎంసీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్



హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి) : యువకుడు, విద్యావంతుడు, ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారని, జూబ్లీహిల్స్‌పై కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగరబోతోందని ట్రేడ్ యూనియన్ జీహెచ్ఎంసీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే బీసీ సంఘాలు, వివిధ కుల సంఘాలు సైతం మద్దతు తెలిపాయని, నవీన్ యాదవ్ గెలుపుతో రాజకీయాల్లో బీసీల రాజకీయ శకం ప్రారంభం కానుందని అన్నారు. స్థానికులకు ఎన్నో విషయాల్లో, కష్టసుఖాల్లో తోడుంటున్న నవీన్ విజయం ఎప్పుడో ఖరారైపోయిందని చెప్పారు. బడుగు బలహీనవర్గాల బిడ్డ గెలుపుతో జూబ్లీహిల్స్ మరింత పురోగతి సాధిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సమగ్ర ప్రజా పాలన కొనసాగుతోందని, సంక్షేమ పథకాల్లోనూ నాటి సీఎం వైఎస్సార్‌ను గుర్తుకు తెస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు సహా మైనార్టీ వర్గాల మద్దతు నవీన్ యాదవ్‌కే ఉన్నదని, గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నిరాశ చెందకుండా ప్రజల మధ్యనే ఉంటూ పనిచేశాడని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో యువ నాయకత్వం ప్రధాన పాత్ర పోషించబోతున్నదని, కష్టపడి పనిచేసిన వారందరికీ కాంగ్రెస్‌లో సముచిత స్థానం దక్కుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆకలి తీర్చడమే 'స్కై' ధ్యేయం

### విజయవంతంగా 288వ అన్నదాన కార్యక్రమం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ మహానగరంలో స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 288వ అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఫౌండేషన్ ప్రతినిధులు వాహనంలో సంచరిస్తూ, నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఆకలితో ఉన్న అనాథులు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలను గుర్తించి, వారికి ఆహారం పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవాసభ్యులు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో ఎవ్వరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో వివిధ సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నాము అని తెలిపారు.






## అన్నదాన మండప నిర్మాణానికి భూమి పూజ



**కేశంపేట, నవంబర్ 9 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ధవళగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన మండప నిర్మాణానికి అయ్యప్ప స్వాములు భూమి పూజ చేశారు. ప్రతి ఏటా అయ్యప్ప మాలదారణ చేసిన స్వాములకు అన్నదానం చేయడం కోసం మండపాన్ని నిర్మిస్తున్నట్టు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తిరుమలయ్య గౌడ్, రమణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, స్వాములు తలసాని పవన్ కుమార్ రెడ్డి, యుగంధర్, రమేష్, రవి, గోపాల్ యాదవ్, గ్రామస్తులు మోహన్ రెడ్డి, పాండు గౌడ్, దామోదర్ రెడ్డి, పిల్లి అమరేశ్ యాదవ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం

### జిల్లా కమిటీ నియామకాలు



**నిజాంపేట్ నవంబర్ 9 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు దబిలిపురం రాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంగం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కమిటీ నియామకాలు చేపట్టారు. కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాములు నూతన కమిటీ నియామక పత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా ఇందారపు ఎల్లయ్య, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బూడిద శ్రీనివాస్ ను, ఉపాధ్యక్షుడిగా ఇందారపు నవీన్, జిల్లా ప్రచార కార్యదర్శిలు గా బాచంపల్లి రవీందర్ గౌడ్ అందరు గౌడ్, నర్సవల్ల బిక్షపతి , జనగాం మల్లయ్య, కట్ట దాసు అలాగే మేడ్చల్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా బోయిని కృష్ణ యాదవ్ లను, ఎంపిక చేసి వారికి నియామక పత్రాలను అందజేశారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటామని భరోసా

### క్లాసుమేట్స్ మిత్రుల సానుభూతి



**తాండూరు నవంబర్ 9(జనంసాక్షి):** చేవెళ్ళ ఘటనలో మృతి చెందిన పేర్కంపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య గౌడ్ కుమార్తెలు ముగ్గురూ ఈ ప్రమాదంలో చనిపోవడంతో ఎల్లప్ప గౌడ్ క్లాసుమేట్స్ అందరూ 1989-90 బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి ఆదివారం పేర్కంపల్లి గ్రామానికి వెళ్లి ఎల్లయ్య గౌడ్ కుటుంబాన్ని కలిసి సానుభూతి తెలిపారు. రెండు నిముషాలు మౌనం పాటించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని అన్నారు. వారి కుటుంబాన్ని కలిసిన వారిలో తాండూర్ మార్కెట్ కమిటీ మజీ చైర్మన్ వర్థ విఠల్ నాయక్,చంద్రప్ప, నాగారం పాండు గౌడ్, చంద్ర కాంత్, వీరేశం, గోపాల కృష్ణ అనంతయ్య గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి,ప్రసాద్, బసయ్య , వెంకటయ్య, అజీముద్దీన్, రాజు గౌడ్,వెంకట్ రెడ్డి,శ్రీనివాసచారీ కృష్ణ, తదితరులు ఉన్నారు.



# కొనసాగుతున్న బుగ్గ జాతర.. పోటెత్తుతున్న భక్తజనం



- తండోపతండాలుగా తరలివస్తున్న భక్తజన సందోహం
- బుగ్గ క్షేత్రంలో వేలాదిగా భక్తుల పుణ్య స్నానాలు
- స్వామి క్షేత్రంలో మార్మోగుతున్న శివనామ స్మరణం

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 9 (జనంసాక్షి):** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో ఈనెల ఐదున ప్రారంభమైన బుగ్గ జాతర ఉత్సవాలు కిటకిటలాడుతున్న భక్తజన సందోహం నడుమ కొనసాగుతున్నాయి. స్వామివారిని దర్శించుకోవడంలో బుగ్గ క్షేత్ర ఆలయ పరిసరాలన్నీ రద్దీమయంగా మారిపోయింది. ఇసుకేస్తే రాలనంతగా ప్రజలు భక్తులు స్వామి వారిని దర్శించుకుంటూ పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. బుగ్గ క్షేత్రంలో భక్తుల పూజలతో శివనామ స్మరణం మార్మోగుతుంది. బుగ్గ క్షేత్రంలో వెలసిన దుకాణాల సముదాయంతో దర్శనానికి వచ్చిన భక్తులతో భక్తజనులు బారులు తీరారు. ఎటు చూసినా కనుచూపు మేరలో భక్తజన సందోహంతో కిటకిటలాడుతున్నాయి. ఓవైపు ఆధ్యాత్మిక భక్తి భావానికి నిలయమైన క్షేత్రంలో స్వామి వారికి భక్తులు ప్రజలు మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ జిల్లాలలో నుంచి వేలాదిగా భక్తజనులు తరలివస్తున్నారు. గుండంలో స్నానాలు ఆచరించి ప్రత్యేకమైన పూజలు చేస్తూ స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అటు వేల సంఖ్యలో తరలివస్తున్న అశేషమైన భక్తులకు ప్రజలకు ఆలయ కమిటీ సభ్యులు భక్తజనులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లన్నీ చేశారు. ఈనెల 20వ తేదీ వరకు జాతర ఉత్సవాలు కొనసాగుతుండగా జాతర ఉత్సవాలకై మరింత రెట్టింపు స్థాయిలో స్వామివారి దర్శనానికి తరలిరానున్నారు. భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచిన స్వామి క్షేత్రం భక్తజన సందోహంతో పులకించిపోతుంది.



# ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



- దేవాలయ ప్రాంగణంలో స్వామి వ్రతాలు శుభసూచకం
- ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ
- పెద్దఎత్తున పాల్గొన్న వంజరి కులస్తులు

**మేడ్చల్ (జనంసాక్షి) :** శ్రీశ్రీశ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వంజరి కులస్తుల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం అభినందనీయంమని రాష్ట్ర వంజరి సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులు సన్నీ కుమార్ అన్నారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఆదివారం మేడ్చల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వంజరి కులస్తుల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వంజరి కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలను విజయవంతం చేశారు.



**అభినందించిన ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ**

శ్రీశ్రీశ్రీ దాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలకు ముఖ్యఅతిథిగా ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో ఇలా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం శుభసూచకమని తెలిపారు. అదేవిధంగా వంజరి సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో గీతామధుకర్, సాటె నరేందర్, ప్రమోద్ కుమార్, ఎదుగని శేఖర్, రఘు, సింహం, వంశీ, శ్రీనివాస్ తదితర కులస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాయి సూర్య ఎంక్లేవ్‌లో సీసీ రోడ్ల ప్రారంభం

**అల్వాల్, నవంబర్ 9(జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ శ్రీ సాయి సూర్య ఎంక్లేవ్‌లో రూ. 28 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "సాయి సూర్య ఎంక్లేవ్ కొత్తగా రూపుదిద్దుకుంటున్న కాలనీ. ఇక్కడ ఇప్పటివరకు దాదాపు కోటి రూపాయల అభివృద్ధి పనులు చేపట్టాం. తాజాగా పూర్తైన సీసీ రోడ్లతో కాలనీ అంతర్గత రహదారి వ్యవస్థ మెరుగుపడింది. ప్రధాన రహదారికి లింక్ సులభమైంది. మిగిలిన రోడ్డు పనులు కూడా త్వరలో పూర్తి చేస్తాం" అని తెలిపారు. తరువాత కాలనీలో పర్యటించి నివాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, సర్వేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, స్వామి, వెంకటేష్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు ఏ. సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వినయ్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సురేందర్, ఫణీంద్ర, ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు నవంబర్ 9(జనంసాక్షి):** తాండూర్ పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ మహోత్సవ శుభకార్యాలలో బీవీజీ ఫౌండేషన్ చైర్మన్, తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్. పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాదించారు. అదేవిధంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ వేడుకలో నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.